నిత్యం అస్థిత్వ పోరాటం

- 75 ఏండ్లుగా పోరాడుతూనే ఉన్న ఇజ్రాయెల్
- సవాళ్లున్నా సాంకేతిక సాయంతో ముందడుగు
- ఏడారుల్లో వ్యవసాయం.. పటిష్ఠంగా నిఘా
- పొరులందరికీ యుద్ధ నైపుణ్యంలో శిక్షణ



ఇజ్రాయెల్ సైనికులతో నెతన్యాహూ

జెరూసలేం: ఇజ్రాయెల్.. ఏడాది కాలంగా ప్రపంచమంతటా మీడియాలో ప్రధాన శీర్షికల్లో నిలిచిన దేశం. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు వైశాల్యంలో అతి చిన్న దేశమైనప్పటికీ.. తన అస్థిత్వం కోసం 75 ఏండ్లుగా పోరాటం చేస్తున్నది. ఇప్పటిదాకా కొన్ని యుద్ధాలను ఎదుర్కొంది. అయితే దాని ఉనికిని కొన్ని అరబ్ దేశాలు నేటికీ గుర్తించడం లేదు. కానీ సాంకేతిక సాయంతో, అమెరికా అండదండలతో అభివృద్ధిని సాధించింది. ఇరాన్ మినహా దాదాపు తన చుట్టూ ఉన్న అన్ని దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకుంది. కానీ ఇరాన్ ప్రోద్బలంతో హమస్, హెజ్బొల్లా, ఇరాక్, సిరియాలోని ఉగ్ర సంస్థలు, హౌతీ తిరుగుబాటుదారులు మాత్రం నిత్యం ఇజ్రాయెల్‌తో ఘర్షణకు దిగుతున్నాయి. గత ఏడాది అక్టోబర్ 7న హమస్ తీవ్రవాదులు ఇజ్రాయెల్‌పై ఆకస్మిక దాడికి పాల్పడటంతో పశ్చిమాసియాలో మొదలైన హింస.. ఈ నెల ఒకటిన ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ 200 వరకు ఖండాంతర క్షిపణులను ప్రయోగించడంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారిపోయాయి.

ముప్పేట శత్రువులు పొంచి ఉన్నా...

'నేడు అరబ్బులు తమ ఆయుధాలు విసర్జిస్తే.. హింస అంతమవుతుంది. ఒకవేళ యూదులు (ఇజ్రాయెల్) తమ ఆయుధాలను విసర్జిస్తే.. ఇజ్రాయెల్ దేశమే లేకుండా పోతుంది' అని 1970 దశకంలో ఇజ్రాయెల్ ప్రధాని గోల్డా మెయిర్ వ్యాఖ్యానించారు. ఒకప్పుడు తుర్కియే తరువాత ఇజ్రాయెల్‌ను గుర్తించిన రెండో ముస్లిం దేశం ఇరాన్. కానీ నేడు అది ఇజ్రాయెల్ బద్ధశత్రువుగా మారిపోయింది. దాని ప్రోద్బలంతోనే నేడు లెబనాన్‌లోని హెజ్బొల్లా, ఇరాక్, సిరియాల్లోని ఉగ్రవాదులు, యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు నిత్యం ఇజ్రాయెల్‌పై కాలు దువ్వుతూనే ఉన్నారు. వీటికి తోడు పక్కలో బల్లెంలా పాలస్తీనాలోని హమాస్ అవకాశం దొరికినప్పుడల్లా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతూనే ఉన్నది. శత్రువులను బలహీనపరచడం ద్వారా, మరికొందరు శత్రువులను స్నేహితులుగా మార్చుకోవడం ద్వారా ఇజ్రాయెల్ తన మనుగడ సాగిస్తున్నది. అమెరికా మద్దతు, తన సైనిక బలం, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, పటిష్ఠమైన గూఢచార వ్యవస్థ, నిఘా విభాగం, బలమైన ఆర్థిక వ్యవస్థ ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైనవి. ఇక ఇజ్రాయెల్ పౌరులు మెరికల్లాంటివారు. ప్రతి ఒక్కరు క్రావ్ మాగా అనే యుద్ధ విద్యలో నైపుణ్యం పొంది ఉంటారు.

సాంకేతికత సాయంతో స్వయం సమృద్ధి

ఇజ్రాయెల్ జనాభా 90 లక్షలు మాత్రమే. దేశంలో అత్యధిక భాగం ఎందుకూ పనికిరాని ఎడారి ప్రాంతమే. సముద్రపు జలాలను మంచినీరుగా మార్చే సాంకేతికత, తుంపర సాగుతో బీడు భూములను సాగుకు యోగ్యమైనవిగా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అందిస్తున్న కంపెనీల్లో 40శాతం ఇజ్రాయెల్‌కు చెందినవే ఉన్నాయి. తనకున్న ఇంజినీరింగ్ నైపుణ్యంతో ముడిసరుకు, ఇంధన వనరులు, చిన్న మార్కెట్లు వంటి అన్ని సవాళ్లను ఇజ్రాయెల్ ఎదుర్కోగలిగింది. ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలను ఎగుమతి చేస్తున్న 10 టాప్ దేశాల్లో ఇజ్రాయెల్ ఒకటి.

అమెరికా అండ దండలు

ఇజ్రాయెల్ ఏర్పడిన నాటి నుంచి దానికి అమెరికా బలమైన మద్దతుదారుగా ఉన్నది. తనపై ఒకేసారి వందల సంఖ్యలో రాకెట్లు, క్షిపణుల వర్షం పడినాసరే విజయవంతంగా తిప్పికొట్టగల ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థను కూడా అది అమెరికా సాయంతోనే తయారు చేసుకున్నది. అమెరికా ఏటా 3.8 లక్షల కోట్ల డాలర్ల విలువైన సైనిక సాయాన్ని ఇజ్రాయెల్‌కు అందిస్తున్నది. ఈ నెల ఒకటిన ఇరాన్ క్షిపణుల దాడులను అడ్డుకోవడంలో అమెరికా సాయమందించింది.

ఆన్‌లైన్ బుకింగ్ భక్తులకు మాత్రమే శబరిమలకు అనుమతి

కేరళ ప్రభుత్వం నిర్ణయం

తిరువనంతపురం, అక్టోబర్ 5: ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న భక్తులను మాత్రమే శబరిమలకు అనుమతించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి శబరిమలలో వార్షిక మండలం-మకరవిలక్కు యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. శబరిమలకు వచ్చే అయ్యప్ప భక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలని సీఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి రోజూ 80 వేల మంది భక్తులకు దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపింది.

జమ్ము కశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

న్యూఢిల్లీ: జమ్ము కశ్మీర్ కుప్వారా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్లో ఇద్దరు తీవ్రవాదుల్ని భారత సైన్యం మట్టుబెట్టింది. ఘటనా స్థలంలో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని సైన్యం తెలిపింది. పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఉగ్రవాదుల అక్రమ చొరబాట్లను విజయవంతంగా అడ్డుకోగలిగినట్టు శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) శనివారం ఐదు రాష్ట్రాల్లో 22 చోట్ల సోదాలు నిర్వహించింది. జైషే మొహమ్మద్ గ్రూప్‌నకు చెందిన ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జమ్ము కశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఢిల్లీ రాష్ట్రాల్లో పలు చోట్ల ఈ సోదాలు చేపట్టింది.

అతి స్వల్ప శ్రేణి రక్షణ వ్యవస్థ పరీక్ష సక్సెస్

న్యూఢిల్లీ: నాలుగో తరానికి చెందిన 'అతి స్వల్ప శ్రేణి గగనతల రక్షణ వ్యవస్థ' (వీఎస్‌హెచ్‌వోఆర్‌ఏడీఎస్)ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో శనివారం ఈ పరీక్ష నిర్వహించారు. ఒకే రోజు మూడు క్షిపణుల పనితీరును పరిశీలించారు. ఇవి విజయవంతంగా లక్ష్యాలను ఛేదించినట్టు డీఆర్‌డీవో అధికారులు వెల్లడించారు. మనుషులు సునాయాసంగా మోసుకెళ్లగలిగే ఈ గగనతల రక్షణ వ్యవస్థను డీఆర్‌డీవోలోని ల్యాబొరేటరీలు, భారత పారిశ్రామిక భాగస్వాములతో కలిసి హైదరాబాద్‌లోని రిసెర్చ్ సెంటర్ ఇమారత్ దేశీయంగా రూపొందించింది.

కాంగ్రెస్ సభలో మహిళా నేతపై అనుచిత ప్రవర్తన

నాయకుడి చర్యపై పలువురి ఆగ్రహం

న్యూఢిల్లీ: హర్యానాలో జరిగిన కాంగ్రెస్ సభలో సాక్షాత్తూ ఆ పార్టీకి చెందిన ఒక మహిళా నేత పట్ల మరొక నాయకుడు అనుచితంగా ప్రవర్తించాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. హర్యానా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నిర్వహించిన ఒక సభలో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హూడా, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. స్టేజిపై ఉన్న ఓ మహిళా నేతపై తోటి కాంగ్రెస్ నేత చేతులు వేస్తూ అనుచితంగా ప్రవర్తించారు. ఈ ఘటనను కాంగ్రెస్ నేత కుమారి సెల్జా కూడా నిర్ధారించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది. కాంగ్రెస్ నేతల వైఖరిని పలువురు తప్పుబడుతున్నారు. బహిరంగంగా ఒక మహిళను అవమానించడంపై బీజేపీ తీవ్రంగా మండిపడింది.

'నితీశ్‌కు భారత రత్న ఇవ్వాలి!'

పాట్నా, అక్టోబర్ 5: బీహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) అధినేత నితీశ్ కుమార్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలంటూ పాట్నాలో శనివారం పోస్టర్లు వెలిశాయి. నితీశ్‌కుమార్ జేడీ(యూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన బీర్‌చంద్ పటేల్ మార్గ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయం ప్రవేశద్వారం సహా నగరంలో పలుచోట్ల ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. అయితే, తమ పార్టీ అధికారికంగా ఈ డిమాండ్ చేయలేదని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

మహమ్మారుల సన్నద్ధతపై సహకారం పెంపు

న్యూఢిల్లీ,: భవిష్యత్తులో కొవిడ్ లాంటి మహమ్మారులు వచ్చినా వాటిని ఎదుర్కొనే సన్నద్ధతపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్ గ్రూప్ (డబ్ల్యూబీజీ), ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సహకారాన్ని పెంచాయి. ఆరోగ్య విపత్తుల కారణంగా ఎదురయ్యే సవాళ్లు అధిగమించడానికి ఐఎంఎఫ్‌కు చెందిన రిసైలెన్స్ అండ్ సస్టయినబిలిటీ ట్రస్ట్ ద్వారా ఆయా దేశాలకు తక్కువ వడ్డీకి ఆర్థిక సాయం దక్కనున్నది.

దుర్గా పూజ వేళ ఖైదీలకు ప్రత్యేక భోజనాలు

కోల్‌కతా: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పశ్చిమ బెంగాల్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ప్రత్యేక భోజనాలు అందించాలని నిర్ణయించారు. మటన్ బిర్యానీ, చికెన్ కర్రీ తదితర నాన్ వెజ్ వంటకాలు, వెజ్ వంటకాలతో మెనూ సిద్ధం చేశారు.

దసరా శుభాకాంక్షలతో...
ఈ నెల 12న
బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్, మల్లికార్జున /భ్రమరాంబ కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎంక్యూబ్ - అత్తాపూర్
ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎఎంబి - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎఎఎ - అమీర్‌పేట్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | లక్ష్మీకళ - మూసాపేట్
నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | పివిఆర్ సినిమాస్ - ఎల్‌బినగర్
గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంజెఆర్ - నారపల్లి
పివిఆర్ - ఎర్రమంజిల్ | PRISM మాల్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - మూసారంబాగ్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
పివిఆర్ ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | మిరజ్ సినిమాస్ - ఐడిఏల్ | ఏషియన్‌రాధిక - కాప్రా
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | పివిఎస్ ప్లాజా - కొంపల్లి
పివిఆర్ ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | టివోలి - సికింద్రాబాద్
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
CCPL - మల్కాజ్‌గిరి | పివిఎస్ సినిమ్యూక్స్ - నల్గొండ | పివిఆర్ సినిమాస్ - ఆర్.సి.పురం
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్ | ఆపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ - మూసాపేట్ | షా కాంప్లెక్స్ - చింతల్
పివిఆర్ ఎస్2 సినిమాస్ - వరంగల్ | పివిఆర్ శ్రీనివాస - కరీంనగర్ | ఏషియన్ ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | పివిఎస్ గెలాక్సీ - ఖమ్మం | శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | ఏషియన్ సాయిదత్త - మెదక్ | మిరజ్ సినిమాస్ - రాయచూర్
ఏషియన్ శ్రీదేవిమాల్ - హన్మకొండ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | ప్రియా - కామారెడ్డి | పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్ | పివిఎస్ సినిమ్యూక్స్ - నల్గొండ | వెంకటేశ్వర - మంచిర్యాల | ఏషియన్ లక్ష్మి - తాండూరు
మరియు మీ అభిమాన థియేటర్లలో
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

బీజేపీకి భంగపాటు!

- హర్యానాలో అధికారం గల్లంతే
- జమ్ము కశ్మీర్‌లోనూ ప్రతిపక్ష స్థానమే
- ఎగ్జిట్ పోల్స్‌లో కమలానికి ఎదురుగాలి

న్యూఢిల్లీ: హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బ తప్పదని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. శనివారం హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. హర్యానాలో ఈసారి బీజేపీ ఓడిపోబోతున్నదని ఎగ్జిట్‌పోల్స్ తేల్చాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టనున్నట్టు అంచనా వేశాయి. ఇక, జమ్ము కశ్మీర్‌లోనూ అధికారంపై బీజేపీ ఆశలు పెట్టుకున్నప్పటికీ ఆ పార్టీ ప్రతిపక్ష స్థానానికే పరిమితం అవుతుందని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. ఇక్కడ కాంగ్రెస్ - నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి అధికారంలోకి రానున్నట్టు పలు సంస్థలు అంచనా వేయగా, హంగ్ ఏర్పడే అవకాశం ఉందని ఇంకొన్ని ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి.

హర్యానా ఎగ్జిట్ పోల్స్

సంస్థ	బీజేపీ	కాంగ్రెస్	జేజేపీ	ఐఎన్ఎల్డీ	ఆప్	ఇతరులు
దైనిక్ భాస్కర్	19-29	44-54	0-1	1-5	0-1	4-9
యాక్సిస్ మై ఇండియా	18-28	53-65	0	1-5	0	3-8
ఇండియాటుడే -సీ ఓటర్	20-28	50-58	0-2	0	0	10-14
రిపబ్లిక్ భారత్-మాట్రిజ్	18-24	55-62	0-3	3-6	0	2-5

జమ్ము కశ్మీర్ ఎగ్జిట్ పోల్స్

సంస్థ	బీజేపీ	కాంగ్రెస్-ఎన్సీ	పీడీపీ	ఇతరులు
దైనిక్ భాస్కర్	20-25	35-40	4-7	12-16
ఇండియాటుడే-సీ ఓటర్	27-32	40-48	6-12	6-11
యాక్సిస్ మై ఇండియా	24-34	35-45	4-6	8-23

హర్యానా ఎన్నికల్లో 65 శాతం పోలింగ్

హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శనివారం ముగిసింది. మొత్తం 90 నియోజకవర్గాలకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు ఓటింగ్ జరిగింది. దాదాపు 65 శాతం పోలింగ్ నమోదైంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. ఆమ్ ఆద్మీ పార్టీ, ఐఎన్ఎల్‌డీ - బీఎస్పీ కూటమి, జేజేపీ - ఆజాద్ సమాజ్ పార్టీ కూటమి కూడా పోటీలో ఉన్నాయి. అక్టోబరు 8న కౌంటింగ్ జరగనుంది.

బాలిక అనుమానాస్పద మృతి

పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్తత

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లా జైనగర్ ప్రాంతంలో నాలుగో తరగతి చదువుతున్న బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బాలిక ట్యూషన్ నుంచి తిరిగి వస్తుండగా ఓ దుండగుడు కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడి ఉంటాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓ వ్యక్తి రెండు రోజులుగా బాలికకు ఐస్‌క్రీమ్ ఇస్తూ ఆమెతో స్నేహం చేసేందుకు ప్రయత్నించాడని తెలిపారు. అతడే శుక్రవారం బాలికకు లిఫ్ట్ ఇచ్చి గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకెళ్లాడని తెలిపారు. శనివారం బాలిక మృతదేహం లభ్యం కావడంతో స్థానికులు ఆగ్రహానికి గురయ్యారు. బాలిక అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. మహిస్మరి పోలీస్ ఔట్‌పోస్ట్‌కు నిప్పు పెట్టారు. పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. స్థానికులను శాంతింపజేసేందుకు వచ్చిన కుల్తలి తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్ మండల్‌ను స్థానికులు తరిమేశారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించిన హాస్పిటల్‌కు వచ్చిన తృణమూల్ ఎంపీ ప్రతిమ మండల్‌కు వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేశారు.

మా సహనం నశించింది

వలస కార్మికులకు రేషన్ కార్డుల జారీలో జాప్యంపై సుప్రీం కోర్ట్

న్యూఢిల్లీ: వలస కార్మికులకు రేషన్ కార్డులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగంపై సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది.ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదైన వలస కార్మికులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే అంశాన్ని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అహ్సనుద్దిన్ అమానుల్లా విచారించారు. 'మేము సహనాన్ని కోల్పోయాం. నవంబరు 19 నాటికి అమలు చేయకపోతే మీ కార్యదర్శులు కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది' అని అన్నారు.

బుర్కినా ఫాసోలో 600 మంది ఊచకోత!

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో మిలిటెంట్, జిహాదీ గ్రూపులు మునుపెన్నడూ లేనంతగా మారణహోమం సృష్టిస్తున్నాయి. మహిళలు, చిన్నారులు, వృద్ధులు అన్న విచక్షణ లేకుండా గ్రామాల్లోకి చొరబడి కాల్పులకు తెగబడుతున్నాయి. ఇటీవలి మిలిటెంట్ల కాల్పుల్లో 600 మందికిపైగా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఫ్రెంచ్ ప్రభుత్వ రక్షణ ఏజెన్సీ శనివారం అంతర్జాతీయ మీడియాకు తెలిపింది.

తెలంగాణలో రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్

- అట్టడుగు వర్గాలపై ఆ పార్టీ నిర్లక్ష్యం
- మహారాష్ట్రలో ప్రధాని మోదీ విమర్శ

నాగ్‌పూర్, అక్టోబర్ 5: కాంగ్రెస్ పార్టీ బంజారాలతో పాటు అట్టడుగు వర్గాలను, రైతులను నిర్లక్ష్యం చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. మహారాష్ట్రలోని విదర్భలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామంటూ బూటకపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో కూడా రైతుల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా రైతుల రుణాలు మాఫీ కాలేదని అన్నారు. దీంతో రైతులు ఇప్పుడు రుణ మాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని చెప్పారు. రైతులను కాంగ్రెస్ గౌరవించదని, వారి అవసరాలను పట్టించుకోదని అన్నారు. డ్రగ్స్ వ్యాపారంలో కాంగ్రెస్‌కు సంబంధాలున్నాయని, ఢిల్లీలో దొరికిన డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేత పాత్ర ఉందని ఆరోపించారు.

బెంగాల్‌లో జూనియర్ వైద్యుల నిరాహార దీక్ష

మమత సర్కారు డిమాండ్లను పరిష్కరించనందుకే

కోల్‌కతా, అక్టోబర్ 5: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు మరోసారి నిరసనను ప్రారంభించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఆరుగురు జూనియర్ డాక్టర్లు శనివారం నిరాహార దీక్షకు దిగారు. ఆర్జీ కర్ హాస్పిటల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా జూనియర్ డాక్టర్లు దాదాపు నెల రోజులు విధులు బహిష్కరించి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. వీరి డిమాండ్లు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హామీ ఇవ్వడంతో ఇటీవల ఆందోళనను విరమించి విధుల్లో చేరారు. అయితే, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించడం లేదని జూనియర్ డాక్టర్లు ఆరోపిస్తున్నారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వానికి 24 గంటల నోటీసు ఇచ్చామని, ప్రభుత్వం స్పందించకపోవడంతోనే నిరాహార దీక్ష చేస్తున్నట్టు పశ్చిమ బెంగాల్ జూనియర్ వైద్యుల ఫ్రంట్ తెలిపింది.

లెబనాన్‌పై కొనసాగిన దాడులు

హమాస్ అధికారి హతం

జెరూసలేం, అక్టోబర్ 5: ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హమాస్ అధికారి సయీద్ అతల్లా అలీ హతమయ్యాడు. ఉత్తర లెబనాన్‌లో ఓ శరణార్థి క్యాంప్‌పై జరిపిన వైమానిక దాడుల్లో అతడితోపాటు కుటుంబ సభ్యులంతా మరణించినట్టు హమాస్ శనివారం ప్రకటించింది. శనివారం ఉదయం లెబనాన్‌పై ఇజ్రాయెల్ 12 వైమానిక దాడులతో విరుచుకుపడింది. వైమానిక దాడుల్లో సిరియా, లెబనాన్‌ను కలిపే ప్రధాన రహదారి ధ్వంసమైంది. హెజ్బొల్లాను పూర్తిగా తుదముట్టించేందుకు ఇజ్రాయెల్ సైన్యం సిద్ధమవుతున్నది. లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ పదాతి దళం రంగంలోకి ప్రవేశించనున్నదని, మంగళవారం నుంచి లెబనాన్‌లోకి అడుగుపెట్టబోతున్నదని తెలిసింది. అక్టోబర్ 7 దాడుల తర్వాత లెబనాన్ సరిహద్దు వెంబడి ప్రతిరోజూ హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మిలటరీకి మధ్య కాల్పులు జరుగుతున్నాయి. యుద్ధంలో ఇప్పటివరకు 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, ఇందులో సగం మంది మహిళలు, చిన్నారులే ఉన్నారని స్థానిక అధికారులు చెబుతున్నారు.

మొరాయించిన ఇండిగో సాంకేతిక వ్యవస్థ

విమానాశ్రయాల్లో ప్రయాణికుల అవస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: దేశ వ్యాప్తంగా ఇండిగో విమాన ప్రయాణికులు శనివారం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్ ద్వారా టిక్కెట్లు బుక్ కాలేదు. టిక్కెట్లు తీసుకున్న వారు గంటల కొద్దీ చెక్‌ఇన్‌ల కోసం వేచి చూడాల్సి వచ్చింది. వ్యవస్థల్లో ఏర్పడిన భారీ సాంకేతిక లోపం కారణంగా దేశ వ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులకు అటంకం కలిగింది. దేశవ్యాప్తంగా తమ నెట్‌వర్క్ తాత్కాలికంగా నిలిచిపోవడంతో తమ వెబ్‌సైట్, బుకింగ్ వ్యవస్థలపై ప్రభావం చూపిందని, దీని కారణంగా తమ ప్రయాణికులు ఎక్కువసేపు వేచి చూడాల్సి వచ్చిందని ఇండిగో ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం 12 గంటలకు సమస్య ఏర్పడగా, ఒంటి గంటకు దానిని పునరుద్ధరించామని. అయినప్పటికీ పలుసార్లు సాంకేతిక సమస్యలు తలెత్తాయని చెప్పారు. అయితే ఈ సమస్య ఎప్పటికి సరిచేస్తారన్న విషయాన్ని వారు తెలియజేయలేదు.

MYTHRI రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30, 2.30, 6.30, 9.30
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | INOX ప్రిజమ్- గచ్చిబౌలి | Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి | మిరజ్ సినిమాస్ - చందానగర్ | AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX సత్యనెక్లెస్ మాల్- కూకట్‌పల్లి | Cinépolis CCPL- మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి | ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | జెపి ఎ/సి - చందానగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ | లక్ష్మీనరసింహ- మియాపూర్ | ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్ | విజయలక్ష్మి-ఎల్‌బినగర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | AMB ఎఎంఆర్- మౌలాలి | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ - మూసాపేట్ | ASIAN పివిఎస్ ప్లాజా - కొంపల్లి | ఎంజెఆర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR పివిఆర్- ఎర్రమంజిల్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | MOVIETIME ప్రైమ్‌మాల్-సనత్‌నగర్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | MULTIPLEX విజయలక్ష్మి-ఎల్‌బినగర్ | ASIAN సినీమార్ట్- ఆర్.సి.పురం | జిపిఆర్- కూకట్‌పల్లి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | మిరజ్ సినిమాస్ - ఐడిఏల్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ASIAN ఏషియన్‌రాధిక- కాప్రా | ఆపర్ణ సినిమాస్ -నల్లగండ్ల
వెంకట్రామ-వరంగల్ | కెపి